తెలుగు దినపత్రిక
RNI/PRGI : TGTEL/26/A2468
# త్రినేత్ర ట్రూత్‌లైన్
నిజం నిక్కచ్చిగా.. నిరంతరం

రిపోర్టర్లు కావలెను
తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్
రెండు తెలుగు రాష్ట్రాల్లో -
త్రినేత్ర ట్రూత్‌లైన్ తెలుగు దిన పత్రికలో
జిల్లా బ్యూరో, జిల్లా స్టాఫ్- డివిజన్ అసెంబ్లీ ఇంఛార్జీలు
మండల రిపోర్టర్స్ కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
సంప్రదించవలసిన ఫోన్ నంబరు
94419 29000

సంపుటి : 01 సంచిక : 122 ఎడిటర్ : పెరిక అభిలాష్ మంగళవారం 18-08-2026 పేజీలు : 4 వెల: రూ.2

www.youtube.com/@Thrinethra Truthlinenews | thrinethratruthline_news | Thrinethra Truthline News | www.epaperthrinethratruthline.co.in/

## సుప్రీంకోర్టుకు అమికస్ క్యూరీ షాకింగ్ రిపోర్ట్

### తెలంగాణ ఎంపీల్లో 14 మందిపై సీరియస్ కేసులు

ఢిల్లీ: (త్రినేత్ర ట్రూత్‌లైన్)

దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినల్ కేసుల విచారణ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యుల (మీూాం)పై నమోదైన కేసుల వివరాలతో అమికస్ క్యూరీ సుప్రీంకోర్టుకు సమగ్ర నివేదికను సమర్పించింది. తాజాగా గణాంకాల ప్రకారం.. విచారణల ప్రక్రియ వేగవంతం చేయడంతో 2025 నాటికి 1,243 కేసుల విచారణ ముగిసింది. అయితే, అదే సమయంలో కొత్తగా 1,050 కేసులు నమోదయ్యాయని తెలిపారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా ప్రజాప్రతినిధులపై మొత్తం 4,192 కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నట్లుగా నివేదికలో పేర్కొన్నారు. వాటిల్లో పదేళ్లకు పైగా ఎలాంటి తీర్పు తేలకుండా సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులు 519 వరకు ఉన్నాయని వెల్లడించారు.




**తెలంగాణ ఎంపీలపై తీవ్ర నేరాల కేసులు..**

ఇక తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులపై కూడా భారీగా కేసులు నమోదైనట్లు అమికస్ క్యూరీ నివేదిక స్పష్టం చేసింది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన లోక్‌సభ ఎంపీల్లో 14 మందిపై సీరియస్ కేసులు ఉన్నట్లు పేర్కొన్నారు. వీరిలోనే 12 మంది ఎంపీలపై అత్యంత తీవ్రమైన నేరారోపణలు అంటే.. హత్యాయత్నం, ఇతర తీవ్రమైన క్రిమినల్ కేసులు మోపబడినట్లుగా పేర్కొన్నారు. ప్రజాప్రతినిధుల కేసులపై రోజువారీ విచారణ జరిపి త్వరితగతిన తేల్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టును అమికస్ క్యూరీ కోరింది.

## టిమ్స్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:

అత్యాధునిక వైద్య సదుపాయాలతో నిర్మించిన సనత్ నగర్ మర్రి చెన్నారెడ్డి టిమ్స్ ను సీఎం రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు.. సీఎం వెంటే ఉన్నారు. ప్రారంభోత్సవం అనంతరం.. ఓపీ కౌంటర్ కు వెళ్లి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రూ.1126 కోట్లతో నిర్మించిన సనత్ నగర్ టిమ్స్ లో 1000కి పైగా పడకలు, 300 ఐసీయూ బెడ్స్, దాదాపు 30 వరకూ ఆపరేషన్ థియేటర్లు ఉన్నాయి.

**కార్పొరేట్‌కు దీటుగా వసతులు..**

పేద, మధ్యతరగతి ప్రజలకు పైసా ఖర్చు లేకుండా కార్పొరేట్ తరహా వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఆసుపత్రిని తీర్చిదిద్దారు. 1082 పడకల సామర్థ్యంతో రూపుదిద్దుకున్న ఈ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ కోసం ప్రత్యేకంగా 300 ఐసీయూ పడకలు, సంక్లిష్టమైన సర్జరీల కోసం 31 అత్యాధునిక మేజర్ ఆపరేషన్ థియేటర్లను సిద్ధం చేశారు. మొన్నటివరకు సాధారణ ఓపీ సేవలు, ట్రయల్ రన్ మాత్రమే కొనసాగగా.. ఈ ప్రారంభోత్సవంతో పూర్తిస్థాయి సూపర్ స్పెషాలిటీ సేవలు అధికారికంగా రోగులకు అందుబాటులోకి రానున్నాయి.

**సమగ్ర వైద్యం.. ఒకే ప్రాంగణం**

గుండె, కిడ్నీ, కాలేయం, మెదడు సంబంధిత వ్యాధులతో పాటు అత్యవసర ట్రామా, క్యాన్సర్, అవయవ మార్పిడి వంటి 37 ప్రధాన వైద్య విభాగాలకు చెందిన నిపుణులు ఇక్కడ సేవలు అందించనున్నారు. కార్డియాక్, రీనల్, న్యూరో, ట్రామా వంట

(మిగతా 2లో..)

## తెలంగాణలో SIR ముసాయిదా జాబితా విడుదల..

### 92 లక్షల మందికి నోటీసులు

(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:




తెలంగాణలో ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం ముసాయిదా ఓటరు జాబితాను విడుదల చేసింది. ఈ మేరకు నిన్న రాష్ట్ర ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. సర్ ప్రక్రియకు ముందు తెలంగాణలో మొత్తం 3.38,26,448 మంది ఓటర్లు ఉండగా గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలను సమర్పించిన 2,64,87,214 మంది పేర్లతో ముసాయిదా ఓటర్ జాబితాను రూపొందించామన్నారు.

**92 లక్షల మందికి నోటీసులు:**

రాష్ట్రంలో 73 లక్షల మంది ఏఎస్‌బీ (ఆబ్సెంట్, షిఫ్టెడ్, డూప్లికేట్) (మిగతా 2లో..)

## 22-ఏ భూముల బాధితులకు బిగ్ రిలీఫ్..

### సామాన్యులను ఇబ్బంది పెడితే సహించబోం.. మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:




సామాన్యులను 22–ఏ పేరుతో ఇబ్బంది పెడితే సహించేది లేదని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు. ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం, ఆయా సమస్యల్లో జాప్యం చేస్తే ఇకపై సహించబోమని వార్నింగ్ ఇచ్చారు. 22–ఏ భూములపై సచివాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. రంగారెడ్డి, మేడ్చల్ – మల్కాజిగిరి, సంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల అధికారులతో పలు కీలక అంశాలపై మంత్రి చర్చించారు.

**ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్..**

సబ్‌రిజిస్ట్రార్‌ల వారీగా ఆయా దరఖాస్తుల గురించి అధికారులతో మంత్రి మాట్లాడారు. ఫిర్యాదుల కోసం ప్రత్యేక టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి..?, ఎప్పటి నుంచి పెండింగ్‌లో ఉన్నాయి? అని అధికారులను ప్రశ్నించారు. పెండింగ్ దరఖాస్తులను ఎప్పటిలోగా పరిష్కరిస్తారో స్పష్టత ఇవ్వాలని ఆదేశించారు. 22-Aలో

(మిగతా 2లో..)

## 22ఏ చిక్కులపై ప్రభుత్వం కీలక నిర్ణయం..

### క్లియరెన్స్ కోసం ఉన్నతస్థాయి కమిటీ ఏర్పాటు

(త్రినేత్ర ట్రూత్‌లైన్) హైదరాబాద్:



ప్రైవేట్ ఆస్తులను నిషేధిత భూముల జాబితా (22ఏ)లో చేర్చడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని, ఈ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రైవేట్ భూములకు ఆటంకం కలిగించే ఉద్దేశం తమ ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసిన ఆయన.. అధికారుల పొరపాట్ల వల్లే ఇలాంటి తప్పులు జరిగాయని వివరించారు. 22ఏ జాబితా నుంచి తమ ప్రైవేట్ భూములను తొలగించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 757 దరఖాస్తులు వచ్చినట్లు మంత్రి వెల్లడించారు. ఇందులో అత్యధికంగా మేడ్చల్ జిల్లా నుంచి 511 అప్లికేషన్లు రాగా, రంగారెడ్డి నుంచి 146, హైదరాబాద్ నుంచి 49, సంగారెడ్డి జిల్లా నుంచి 38 దరఖాస్తులు అందాయి. మేడ్చల్ జిల్లా నుంచి వచ్చిన 511 దరఖాస్తుల్లో 320 అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) రకానికి చెందినవని, పరిశీలనలో మెజార్టీ అప్లికేషన్లు నిజమైనవిగానే తేలాయని ఆయన పేర్కొన్నారు. (మిగతా 2లో..)

## లోన్లు తీసుకున్న వారికి బంపర్ న్యూస్..

### ఈఎంఐలపై ఆర్బీఐ కొత్త రూల్స్!

బిజినెస్:




బ్యాంకులు ఇచ్చే ఫ్లోటింగ్ రేట్ రుణాల వడ్డీ రేట్లు, నెలవారీ కంతులు నిర్ణయించే విధానంలో మరింత పారదర్శకత తీసుకురావడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నూతన నిబంధనల ముసాయిదాను రూపొందించింది. సాధారణ రుణగ్రహీతలపై ఎలాంటి అదనపు భారం పడకుండా, బ్యాంకుల ఇష్టారాజ్యానికి అడ్డుకట్ట వేసేలా సంచలన ప్రతిపాదనలను సిద్ధం చేశారు. ఈ విధానంలో అత్యంత కీలకమైన బెంచ్‌మార్క్ అంటే ఫ్లోటింగ్ రేట్ రుణాలకు వడ్డీ రేటును లెక్కించడానికి ప్రామాణికంగా వాడే ఒక సూచిక. బ్యాంకులు విధించే మొత్తం వడ్డీ రేటు అనేది ఈ బెంచ్‌మార్క్ రేటు, బ్యాంక్ మార్జిన్‌ల కలయికగా ఉంటుంది. మార్కెట్ పరిస్థితులను బట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడు దానికి అనుగుణంగా రుణగ్రహీతల నెలవారీ ఈఎంఐలు, రుణ కాలపరిమితిలో మార్పులు చోటుచేసుకుంటాయి. రుణ ఒప్పందంలో పేర్కొన్న బెంచ్‌మార్క్ రేటు ఏ కారణం చేతనైనా నిలిచిపోయినా, రద్దయినా, కస్టమర్‌పై ఎలాంటి ప్రతికూల ఆర్థిక భారం పడకుండా ఉచితంగా వేరే కొత్త బెంచ్‌మార్క్‌కు లోన్‌ను మార్చాల్సిన బాధ్యతను బ్యాంకులే వహించాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది.

(మిగతా 2లో..)

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

### దేశంలోనే తొలిసారి: మంత్రి వివేక్ వెంకటస్వామి



(త్రినేత్ర ట్రూత్‌లైన్) మెదక్:

దేశంలోనే మొదటిసారిగా పరిశ్రమలను విద్యార్థులను జాబ్ పోర్టల్ కనెక్ట్ చేస్తుందని మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు. సోమవారం జిల్లాలోని మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డిపల్లిలోని పారిశ్రామిక ప్రాంతంలో జాబ్ పోర్టల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో వెయ్యి పరిశ్రమలు ఉన్నాయని.. స్కిల్డ్ మ్యాన్ పవర్ అవసరం ఉందని అన్నారు. జిల్లా యంత్రాంగం, పరిశ్రమల యజమానులు కలిసి చేస్తున్న మంచి ప్రయత్నం ఇది అని చెప్పుకొచ్చారు. ఈ ప్రాంతంలో, దేశంలో నిరుద్యోగం పెద్ద సమస్యగా మారిందన్నారు. టామ్ కామ్ సంస్థ ద్వారా విదేశాల్లో ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామన్నారు. స్థానిక పరిశ్రమలకు (మిగతా 2లో..)

## టిమ్స్‌ను ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

కీలక రంగాల్లో ప్రత్యేక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' కేంద్రాలతో పాటు అధునాతన ఇంటర్వెన్షనల్ రేడియాలజీ, డయాగ్నస్టిక్ ల్యాబ్‌లు రోగులకు వేగవంతమైన వైద్య పరీక్షలను అందించనున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు ప్రారంభంతో రాజధాని హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చే రోగులకు గాంధీ, ఉస్మానియా, నిమ్స్‌లపై ఉండే భారం తగ్గి, నాణ్యమైన స్పెషాలిటీ వైద్యం మరింత చేరువకానుంది.

## తెలంగాణలో SIR ముసాయిదా జాబితా విడుదల..

(మొదటి పేజీ తరువాయి)

లిస్ట్‌లో ఉన్నారని అన్ మ్యాప్డ్ జాబితాలో ఉన్న 92 లక్షల మందికి నోటీసులు ఇస్తామన్నారు. నోటీసులు అందుకున్నవారు సమాధానం ఇచ్చేందుకు సెప్టెంబర్ 16 గడువు ఉంటుందని చెప్పారు. ఎన్యుమరేషన్ తర్వాత రాష్ట్రంలో 78.03 శాతం ఓటర్లు ఉన్నారని ఎవరి ఓట్లు అయినా లేకపోతే ఫఆమ్ 6ఏ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. నోటీసులు బీఎల్‌ఓల ద్వారా పోస్టు ద్వారా పంపిస్తామని వెల్లడించారు.

## 22-ఏ భూముల బాధితులకు బిగ్ రిలీఫ్..

(మొదటి పేజీ తరువాయి)

భూమి ఉందనే కారణంతో ఆ దరఖాస్తును తిరస్కరించొద్దని హుకుం జారీ చేశారు.

**వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలి..**

భూమి నిషేధిత జాబితాలోకి ఎందుకు వచ్చిందో ఆయా రికార్డులు, వాస్తవ పరిస్థితులపై సమగ్రంగా పరిశీలించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిజమైన భూ హక్కుదారులకు న్యాయం చేస్తూనే ప్రభుత్వ భూములు, ఆస్తులను కాపాడాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల రక్షణ, ప్రజల హక్కుల విషయంలో నిర్లక్ష్యం చేస్తే తీవ్రంగా పరిగణిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

## 22ఏ చిక్కులపై ప్రభుత్వం కీలక నిర్ణయం..

**బాధితులకు మంత్రి పొంగులేటి ఇచ్చిన హామీ**

(మొదటి పేజీ తరువాయి)

22ఏ సమస్యలపై సోమవారమే ఇద్దరు అధికారులతో కూడిన ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, క్షేత్రస్థాయి వాస్తవాలను పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించేలా ఈ కమిటీకి ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. భూ యజమానులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కోర్టులను ఆశ్రయించాల్సిన పనిలేకుండా అధికారులకు దరఖాస్తు చేసుకుంటే చాలని, న్యాయమైన ఆస్తులకు త్వరలోనే నిషేధిత జాబితా నుంచి క్లియరెన్స్ ఇస్తామని హామీ ఇచ్చారు. బాధితులను ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటే స్పాట్లోనే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను ఇప్పటికే హెచ్చరించినట్లు పేర్కొన్నారు. ఏవైనా సమస్యలు లేదా ఫిర్యాదులు ఉంటే బాధితులు 18005994788 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చని లేదా రాతపూర్వకంగా అధికారులు/కమిటీకి దరఖాస్తు అందించవచ్చని సూచించారు. ఎవరినైనా ఆఫీసుల చుట్టూ తిప్పుతే స్పాట్లోనే సీరియస్ యాక్షన్ తీసుకుంటామని అధికారులను ఇప్పటికే హెచ్చరించామని తెలిపారు. ప్రభుత్వ భూములు కాని వాటిని, ప్రైవేట్ ఆస్తులను తప్పకుండా కాంగ్రెస్ సర్కార్ పూర్తి భద్రతా, భరోసా కల్పిస్తుందన్నారు. ప్రైవేట్ ఆస్తుల్ని ప్రభుత్వ భూములుగా తమ ప్రభుత్వం ఎట్టిపరిస్థితుల్లోనూ చిత్రీకరించదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## లోన్లు తీసుకున్న వారికి బంపర్ న్యూస్..

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా పాత విధానంలో ఉన్న రుణాలను కొత్త మార్గదర్శకాల పరిధిలోకి మార్చేందుకు ఎలాంటి అదనపు రుసుములు వసూలు చేయకూడదు. మార్కెట్‌లో వడ్డీ రేట్లు తగ్గినా, పెరిగినా గరిష్టంగా 3 నెలల రీసెట్ కాలపరిమితిలోనే ఆ ప్రభావం కస్టమర్లకు వర్తించేలా చర్యలు తీసుకోనున్నారు. ఈ ముసాయిదా నిబంధనలకు తుది ఆమోదం లభిస్తే 2027 ఏప్రిల్ 1 నుంచి కొత్త రుణాలు ఇచ్చే బ్యాంకులు, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సంస్థలకు ఇవి వర్తించనున్నాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న పాత రుణాలను ఈ నూతన విధానంలోకి ఉచితంగా మార్చేందుకు బ్యాంకులకు 2029 ఏప్రిల్ 1 వరకు గడువు ఇవ్వనున్నారు.

## విద్యార్థులు, పరిశ్రమలను కలిపే జాబ్ పోర్టల్..

(మొదటి పేజీ తరువాయి)

అంతేకాకుండా పాత విధానంలో ఉన్న రుణాలను కొత్త మార్గదర్శకాల ఎకూడా ఉద్యోగులను, స్కిల్డ్ లేబర్‌ను అందించాల్సిన అవసరం ఉందని చెప్పారు. విద్యార్థులు కేవలం సాఫ్ట్‌వేర్ పైనే దృష్టి సారించకుండా... ఇంకా చాలా రంగాల్లో కూడా మంచి అవకాశాలు ఉన్నాయని అన్నారు. సింగరేణి ప్రాంతం మందమర్రిలో జర్మన్ నేర్పిస్తున్నామని.. వారిలో బీ2 లెవల్ వచ్చిందన్నారు. వారి కోసం రూ.25 లక్షల జీతం ఎదురుచూస్తోందని తెలిపారు. వీసా ఖర్చులను కూడా సగం వరకూ ప్రభుత్వమే భరిస్తోందని తెలిపారు. విదేశాలకు వెళ్తే ఎన్నో కుటుంబాలు బాగుపడతాయని మంత్రి వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు.

## వైదేహి నగర్‌లో 'థియా యూనిసెక్స్ సెలూన్' ఘనంగా ప్రారంభం

### ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
### ఆధునిక హంగులతో నాణ్యమైన సేవలందిస్తాం: నిర్వాహకులు



**(త్రినేత్ర ట్రూత్‌లైన్): వనస్థలిపురం:**

వనస్థలిపురం డివిజన్ పరిధిలోని వైదేహి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన 'థియా యూనిసెక్స్ సెలూన్' లగ్జరీ గ్రూమింగ్ స్టూడియో సోమవారంహొహొఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన చేసి, రిబ్బన్ కట్ చేసి సెలూన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డిహొహొమాట్లాడుతూ.. నేటి ఆధునిక జీవనశైలికి అనుగుణంగా అత్యాధునిక హంగులు, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన బ్యూటీ ఉ గ్రూమింగ్ సేవలను వైదేహి నగర్ పరిసర ప్రాంత ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. యువత వ్యాపార రంగంలో రాణించాలని ఆకాంక్షిస్తూ, సెలూన్ నిర్వాహకులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

**వినియోగదారుల సంతృప్తే మా ధ్యేయం: నిర్వాహకులు మధుకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లోకేష్ గౌడ్**

అనంతరం సెలూన్ నిర్వాహకులు మధుకర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, లోకేష్ గౌడ్ మాట్లాడుతూ.. "ఈ ప్రాంత ప్రజలకు అంతర్జాతీయ స్థాయి బ్యూటీ, కాస్మెటిక్ మరియు పర్సనల్ కేర్ అనుభూతిని అందించాలనే లక్ష్యంతో 'థియా యూనిసెక్స్ సెలూన్'ను ప్రారంభించాం. మహిళలు, పురుషులు ఇద్దరికీ అనువైన లగ్జరీ వాతావరణంలో హెయిర్ స్టైలింగ్, స్కిన్ ట్రీట్‌మెంట్స్, నెయిల్ ఆర్ట్, బ్రైడల్ మేకప్, సెమీ-పర్మనెంట్ మేకప్ వంటి అధునాతన సౌందర్య సేవలను అందిస్తున్నాం. పూర్తి అనుభవజ్ఞులైన, నిపుణులైన సిబ్బందితో అత్యుత్తమ ఉత్పత్తులను వాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన సేవలను సరసమైన ధరల్లో అందించడమే మా ప్రథమ కర్తవ్యం. స్థానిక ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం" అని వారు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మి ప్రసన్న గౌడ్, నూకల పద్మా రెడ్డి,హొహొస్థానిక ప్రముఖులు, కాలనీవాసులు, నిర్వాహకుల మిత్రులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# దుబ్బాక సీరియల్ మర్డర్ల గుట్టు రట్టు

### టీ పాయింట్ నుంచి టార్గెట్.. హత్యల వరకు!
### మర్డర్ల వెనుక తల్లి--కొడుకు ముఠా
### ఒంటరి మహిళలే టార్గెట్.. ఆస్తి, కుటుంబ వివాదాలపై నిఘా
### సీసీ కెమెరాల ఆధారంగా వారం రోజుల్లోనే మిస్టరీ ఛేదించిన సిద్దిపేట పోలీసులు







**పెట్రోల్ కొంటున్న దృశ్యం**

(త్రినేత్ర ట్రూత్‌లైన్) సిద్దిపేట: ఒక గుర్తుతెలియని మహిళ మృతదేహం.. పాక్షికంగా కాలిపోయిన స్థితిలో రోడ్డు పక్కన పడి ఉండటం.. ఎవరామె? ఎక్కడి నుంచి వచ్చింది? ఎవరు చంపారు? ఎందుకు చంపారు? అనే ప్రశ్నలతో మొదలైన దుబ్బాక హత్య కేసు దర్యాప్తు చివరకు ఒక భయానక నేర ముఠా గుట్టును రట్టు చేసింది. డబ్బు, బంగారం కోసం మనుషులను లక్ష్యంగా చేసుకున్న తల్లి--కొడుకు వ్యవహారం పోలీసుల దర్యాప్తులో వెలుగులోకి వచ్చింది. ఒక హత్యను ఛేదించేందుకు మొదలైన దర్యాప్తు.. గతంలో జరిగిన మరో హత్య, దోపిడీ కేసుల వరకు వెళ్లింది. అంతేకాదు.. మరో నలుగురిని కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించడం కలకలం రేపుతోంది.కాలిన మృతదేహం.. కేసుకు తొలి క్లూ ఆగస్టు 9 ఉదయం రామక్కపేట గ్రామ శివారులోని వనం నర్సయ్య పొలం సమీపంలో రోడ్డు పక్కన పాక్షికంగా కాలిన మహిళ మృతదేహం కనిపించింది. గుర్తుపట్టలేని స్థితిలో ఉన్న మృతదేహం పోలీసులకు పెద్ద సవాలుగా మారింది. దుబ్బాక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.మృతురాలు ఎవరు అన్నది తేల్చడమే మొదటి పని. స్థానిక పోలీసులతో పాటు సీసీఎస్, ఇతర ప్రత్యేక బృందాలు రంగంలోకి దిగాయి. పరిసర గ్రామాల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పోలీసులు క్షుణ్ణంగా పరిశీలించారు. అనుమానాస్పద కదలికలను ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ ముందుకు సాగారు. చివరకు మృతురాలు భూంపల్లి గ్రామానికి చెందిన అతికం విజయ (45)గా గుర్తించారు.'బంగారం' కోసం పరిచయస్తురాలినే లక్ష్యంగా..దర్యాప్తు ముందుకు సాగుతున్న కొద్దీ పోలీసులకు అసలు విషయం అర్థమైంది. విజయకు పరిచయం ఉన్న చాకలి రజిత (38), ఆమెతో కలిసి ఉన్న బాలుడి కదలికలపై అనుమానాలు బలపడ్డాయి. డబ్బు, బంగారం సులభంగా సంపాదించాలనే ఉద్దేశంతో విజయను లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఆగస్టు 8 సాయంత్రం విజయను కిరాణా దుకాణం వద్దకు పిలిపించి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. అనంతరం మృతదేహాన్ని వాహనంపై రామక్కపేట శివారుకు తీసుకెళ్లి అక్కడ వదిలి కాల్చివేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఒక మహిళ కనిపించకుండా పోయిన విషయం వెనుక మరొక మహిళ హత్యకు పాల్పడటం పోలీసులను సైతం విస్తుపోయేలా చేసింది.ఒక హత్యతో ఆగలేదు..దర్యాప్తులో పోలీసులు మరో షాకింగ్ విషయాన్ని గుర్తించారు. మే 28న డబుల్ బెడ్‌రూం ఇళ్లలో నివసించే కుంట రేఖ హత్యకు కూడా ఇదే వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు తేలింది. ఆమెను కూడా హత్య చేసి అచ్చుమాయిపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో మృతదేహాన్ని కాల్చివేసినట్లు పోలీసులు తెలిపారు. అక్కడితో దర్యాప్తు ఆగలేదు. 2025 జూన్‌లో భూంపల్లి గ్రామానికి చెందిన అన్నపూర్ణపై జరిగిన దోపిడీ ఘటనలోనూ వీరి ప్రమేయం బయటపడింది. ఆమె ఒంటరిగా వాకింగ్‌కు వెళ్లే విషయాన్ని గమనించిన నిందితులు ఆమె మెడలోని సుమారు ఐదు తులాల పుస్తెల తాడును దోచుకున్నట్లు విచారణలో వెల్లడైంది.

ముందు నిఘా.. ఆ తర్వాత టార్గెట్ పోలీసుల ప్రకారం నిందితుల నేర విధానం ఒకేలా ఉండేది. టీ పాయింట్లు, ఇతర ప్రాంతాల్లో కూర్చుని ప్రజల కదలికలను గమనించేవారు. ఎవరికి ఆస్తి ఉంది? ఎవరికి కుటుంబ వివాదాలు ఉన్నాయి? ఎవరు ఒంటరిగా ఉంటున్నారు? ఎవరు తరచూ ఒంటరిగా బయటకు వెళ్తున్నారు? వంటి విషయాలను తెలుసుకునేవారు. ముఖ్యంగా ఒంటరిగా ఉండే మహిళలను గుర్తించి వారిని టార్గెట్ చేసుకునేవారని పోలీసులు తెలిపారు. వారి కుటుంబ, ఆస్తి వివాదాలను కూడా తమకు అనుకూలంగా ఉపయోగించుకునేలా పథకాలు రూపొందించేవారని వెల్లడించారు. అనుమానం ఎవరిపైకి వెళ్లాలో కూడా ముందే ప్లాన్!ఈ కేసులో నిందితుల వ్యవహారశైలిలో మరో కీలక అంశాన్ని పోలీసులు గుర్తించారు. విజయకు పాలివారితో భూమి విషయంలో వివాదం ఉందని తెలుసుకున్న నిందితులు ఆమె కనిపించకుండా పోతే అనుమానం వారిపైనే వెళ్తుందని భావించినట్లు తెలిపారు. అదేవిధంగా కుంట రేఖ సామాజిక మాధ్యమాల్లో చురుగ్గా ఉండటాన్ని గమనించి, ఆమెను హత్య చేస్తే సోషల్ మీడియాలో ఆమెతో మాట్లాడే వ్యక్తులపై అనుమానం వెళ్లే అవకాశం ఉంటుందని భావించినట్లు విచారణలో వెల్లడైంది. అంటే.. నేరం చేయడమే కాకుండా దర్యాప్తును తప్పుదోవ పట్టించేందుకు కూడా ముందుగానే వ్యూహం రూపొందించుకున్నారన్నది పోలీసుల విచారణలో బయటపడింది.మరో నలుగురు.. ఎవరు ఆ టార్గెట్లు?ఈ కేసు దర్యాప్తులో అత్యంత ఆందోళన కలిగించిన అంశం మరో నలుగురిని కూడా నిందితులు టార్గెట్ చేసినట్లు వెల్లడవడం. భూంపల్లి గ్రామానికి చెందిన మరో నలుగురిని లక్ష్యంగా చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే ఆ నలుగురు ఎవరు? వారిని ఎందుకు టార్గెట్ చేశారు? వారి వద్ద ఉన్న ఆస్తి లేదా కుటుంబ పరిస్థితులు ఏమిటి? అనే అంశాలపై పోలీసులు మరింత దర్యాప్తు చేస్తున్నారు.రూ.10 లక్షల సొత్తు స్వాధీనం నిందితుల నుంచి సుమారు రూ.10 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇందులో 5.61 తులాల బంగారు ఆభరణాలు, 53 తులాల వెండి ఆభరణాలు, రూ.1.03 లక్షల నగదు, రెండు మొబైల్ ఫోన్లు, బ్లూ కలర్ టీవీఎస్ ఎక్స్‌ఎల్ వాహనం ఉన్నాయి. 'సురక్ష నేత్ర'కు మరో నిదర్శనం దుబ్బాక హత్య కేసు ఛేదనలో సీసీటీవీ ఫుటేజీలు కీలకంగా మారాయి. మృతదేహం లభించిన ప్రాంతం నుంచి పరిసర గ్రామాల వరకు కెమెరాల్లో నమోదైన కదలికలను పోలీసులు పరిశీలించడం ద్వారా దర్యాప్తులో కీలక ఆధారాలు సేకరించారు. ఇటీవల సిద్దిపేట పోలీస్ శాఖ చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమం ద్వారా గ్రామాల్లో సీసీటీవీ నిఘా విస్తరిస్తున్న నేపథ్యంలో ఈ కేసులో కెమెరాల ప్రాధాన్యం మరోసారి స్పష్టమైంది. నేరం జరిగిన తర్వాత ఆధారాలు సేకరించడమే కాకుండా నేరస్థుల కదలికలను గుర్తించడంలో సీసీటీవీలు కీలకంగా మారుతున్నాయి. వారం రోజుల్లోనే ఛేదన ఆగస్టు 8న వెలుగులోకి వచ్చిన కేసును పోలీసులు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేసి కేవలం వారం రోజుల్లోనే నిందితులను గుర్తించారు. నిందితురాలు చాకలి రజితను అరెస్ట్ చేసి కోర్టుకు తరలించగా, బాలుడిని జువైనల్ హోమ్‌కు పంపించారు. ఈ కేసుతో పాటు గతంలో జరిగిన మరో హత్య, రాబరీ కేసుల లింకులను కూడా పోలీసులు ఛేదించారు. దర్యాప్తు బృందాలకు సీపీ అభినందనలు కేసును ఛేదించడంలో కీలకంగా పనిచేసిన సిద్దిపేట ఏసీపీ రవీందర్‌రెడ్డి, దుబ్బాక సీఐ రాజేష్, దుబ్బాక ఎస్ఐ కీర్తిరాజు, భూంపల్లి ఎస్ఐ రాజశేఖర్, మీరుదొడ్డి ఎస్ఐ సతీష్, ఎస్ఐ సైఫ్ అలీ, సిద్దిపేట డివిజన్ సిబ్బంది, సీసీఎస్ సదన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ జాన్‌రెడ్డి, సిబ్బంది, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ శ్రీధర్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ అభినందించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఒంటరిగా నిర్జన ప్రాంతాల్లో సంచరించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు, ఆస్తులకు సంబంధించిన సమాచారాన్ని వెల్లడించవద్దని పోలీసులు సూచిస్తున్నారు. ఇళ్లు, వ్యాపార సంస్థల వద్ద బ్యాకప్‌తో కూడిన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నారు. ఒక కాలిన మృతదేహంతో మొదలైన దర్యాప్తు.. రెండు హత్యలు, ఒక దోపిడీ, మరో నలుగురు టార్గెట్ల వరకు వెళ్లింది. సీసీటీవీ ఆధారాలతో వారం రోజుల్లోనే ఈ మిస్టరీని ఛేదించడం దుబ్బాక కేసులో పోలీసుల దర్యాప్తు సామర్థ్యానికి నిదర్శనంగా నిలిచింది

## పోచమ్మ తల్లిని దర్శించుకున్న మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్

**(త్రినేత్ర ట్రూత్‌లైన్) కర్మన్ ఘాట్:**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పండుగను పురస్కరించుకుని కర్మన్ ఘాట్ గ్రామ దేవత పోచమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు, కర్మన్ఘాట్ డివిజన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు గోపాల్ ముదిరాజ్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం అందించారు.

**అమ్మవారి దయతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలి: గోపాల్ ముదిరాజ్**

ఈ సందర్భంగా గోపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ... తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఎంతో సంతోషకరమని పేర్కొన్నారు. కర్మన్ఘాట్ పరిసర ప్రాంత ప్రజలందరిపై పోచమ్మ తల్లి చల్లని చూపు ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖశాంతులు వెల్లివిరియాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు.

## శ్రీ వేద మాత గాయత్రి ఆలయంలో నాగుల పంచమి సందర్భంగా ప్రత్యేక పూజలు

(త్రినేత్ర ట్రూత్‌లైన్)వేములవాడ :



నాగుల పంచమి సందర్భంగా వేములవాడ లోని భగవాంత రావు నగర్ లో ఉన్న శ్రీ వేదమాత గాయత్రి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వేములవాడ ప్రాంతానికి చెందిన భక్తులు వచ్చి నాగ మాతకు పాలాభిషేకాలు చేసి తమ భక్తిశ్రద్ధలను చాటారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నాగ దేవత ఆశీస్సులు, గాయత్రి మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని శ్రీ వేద మాత గాయత్రి శక్తి పీఠం సభ్యులు కోరుకున్నారు

# హన్మకొండ ఆర్టీఏలో మళ్లీ వసూళ్ల కలకలం

### ఇద్దరు బడా ఏజెంట్ల ప్రోద్బలంపై ఆరోపణలు
### డీటీవోపై తీవ్ర ఆరోపణలు
### స్నేహపూర్వక ముసుగులో వసూళ్ల దందా?
### కొంతకాలం తర్వాత మళ్లీ చెలరేగిన వ్యవహారం
### డీటీవో కనుసన్నల్లో దందా సాగుతోందనే ఆరోపణలు
### క్లర్క్, ఇంఛార్జ్ ఏవోపై కూడా ఆరోపణలు
### వాహనదారుల నుంచి దౌర్జన్య వసూళ్లా?




హన్మకొండ ఆర్టీఏ కార్యాలయంలో వసూళ్ల వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఇద్దరు బడా ఏజెంట్ల ప్రోద్బలంతో డీటీవో తనకు అనుకూలమైన రీతిలో చీకటి వ్యవహారాలను నడిపిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే వాహనదారులతో స్నేహపూర్వకంగా వ్యవహరిస్తూనే, వారి నుంచి వివిధ రూపాల్లో డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కొంతకాలంగా ఈ వ్యవహారంలో స్థబ్దత కనిపించిందని, ప్రస్తుతం మళ్లీ వసూళ్ల దందా చురుగ్గా సాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. డీటీవో కనుసన్నల్లోనే క్లర్క్, ఇంఛార్జ్ ఏవో కూడా వసూళ్ల వ్యవహారంలో భాగస్వాములుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయంలో తమ పనులు పూర్తి చేసుకునేందుకు వచ్చే వాహనదారులపై ఒత్తిడి తీసుకువచ్చి డబ్బులు వసూలు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా వాహనదారులను ముక్కుపిండి దౌర్జన్యంగా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ప్రస్తుతం హన్మకొండ ఆర్టీఏ కార్యాలయ పరిధిలో తీవ్ర చర్చకు దారితీశాయి. ఇద్దరు బడా ఏజెంట్ల ప్రభావంతోనే ఈ వ్యవహారం సాగుతోందనే ఆరోపణలు మరింత ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. కొంతకాలంగా నిశ్శబ్దంగా ఉన్న వసూళ్ల వ్యవహారం మళ్లీ ఎందుకు చురుగ్గా మారింది, ఇందులో అధికారుల పాత్ర ఎంతవరకు ఉంది, ఏజెంట్ల ప్రమేయం ఏమిటనే అంశాలపై సమగ్ర విచారణ జరగాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వాహనదారుల నుంచి వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు స్పందించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది. ఆరోపణలు నిజమా కాదా అన్నది సమగ్ర విచారణలో తేలాల్సి ఉంది.

## సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యుని సేవా దృక్పథం

### రక్తదానం చేసిన పిఎంఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ మేనేజర్ తాడూరి మహేష్,

నల్లగొండ నగర మేరు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం




(త్రినేత్ర ట్రూత్‌లైన్) వేములవాడ :

పలు సేవలు చేస్తూ సమాజ సంక్షేమానికి కృషి చేస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ సభ్యుడు అయిన పిఎంఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ మేనేజర్ తాడూరి మహేష్ మరోసారి తన సేవా దృక్పథాన్ని చూపారు దుబాయిలో రక్త దానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు వేములవాడ నివాసి అయిన తాడూరి మహేష్ దుబాయ్ లో ఉన్న పిఎంఆర్ బిల్డింగ్ మెటీరియల్ ట్రేడింగ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు పేదలకు అన్న వితరణ కార్యక్రమాలు, విరాళాలు, రక్తదానం వంటి ఎన్నో సేవే కార్యక్రమాలు సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ద్వారా చేస్తూ ఉన్నారు అంతేకాక సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ కు తన యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తూ ఉన్నారు. ఈ సందర్భంగా సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు పిల్లి బాబురావు, ట్రస్ట్ అధ్యక్షులు ఏద్దండి రాజు మాట్లాడుతూ... తాడూరి మహేష్ వారి సేవలు చాలా గొప్పవని వారు ఇటువంటి సేవలు ఇంకా కొనసాగించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## కరీంనగర్ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సూపరిటెండెంట్ వీరారెడ్డిని సన్మానించినవికలాంగుడు ఓదెల నరేష్



(త్రినేత్ర ట్రూత్‌లైన్) వేములవాడ :

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్షకుర్తి గ్రామానికి చెందిన ఒక నిరుపేద మధ్యతరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ కరీంనగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిటెండెంట్ వీరారెడ్డి మీద ప్రేమ అభిమానంతోవేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో అర్చన చేయించి కరీంనగర్ జనరల్ ఆస్పత్రి తన చాంబర్ లోమర్యాదపూర్వకంగా కలిసి వేములవాడ రాజన్న పట్టువస్త్రంతో సన్మానించి లడ్డుప్రసాదాన్ని అందించి తాను రాసిన కవిత్వాన్ని వీరారెడ్డి కి అందించారు. నరేష్ కవిత్వము ను వారు అభినందించారు 2011 నుండి ఇప్పటివరకు అనేక రకాల కవితలు రాస్తూ ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తున్న నిరుపేద వికలాంగుడు ఓదెల నరేష్ కూ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఉండాలని కోరుకున్నారు. అలాగే నరేష్ ప్రజా సేవ చేస్తూఉన్న సూపర్డెంట్ వీరారెడ్డి పై భగవంతుని ఆశీస్సులు ఉండాలని కోరుకున్నారు.

## విధి నిర్వహణలో ఆదర్శంగా నిలిచిన ఆదిమూలం శ్రీనివాస్ మేరు

### నల్లగొండ నగర మేరు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

నల్లగొండ, ఆగస్టు 17 (త్రినేత్ర ట్రూత్‌లైన్) విధి నిర్వహణలో ఒక వ్యక్తిని కాపాడటమే కాకుండా, ఆ కుటుంబానికి పెద్ద భరోసా, బలాన్ని చేకూర్చిన ఆదిమూలం శ్రీనివాస్ మేరు సేవలను ప్రభుత్వం గుర్తించి అభినందించింది. ఈ సందర్భంగా నల్లగొండ నగర మేరు సంఘ భవనంలో సంఘం కమిటీ సభ్యులు ఆదిమూలం శ్రీనివాస్ మేరును శాలువాతో ఘనంగా సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.




**సేవలను అభినందించిన మేరు సంఘం**

ఆదిమూలం శ్రీనివాస్ మేరు విధి నిర్వహణలో చూపిన ధైర్యం, మానవత్వాన్ని సంఘం సభ్యులు అభినందించారు. ఆపదలో ఉన్న వ్యక్తిని కాపాడటంతో పాటు ఆయన కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ జటగిరి శంకరదాసమయ్య మేరు ఫొటోతో ఆదిమూలం శ్రీనివాస్ మేరుకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

**పలువురు సంఘ నాయకుల పాల్గొనడం**

ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంటి రామకృష్ణ మేరు, జిల్లా ఉపాధ్యక్షులు మునగాల శంకర్ మేరు, రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, అధ్యక్షులు రేణిగుంట్ల నరేందర్ (రిటైర్డ్ టీచర్) మేరు (సూర్యాపేట), మాజీ అధ్యక్షులు తాడూరి రమేష్ మేరు, నల్లగొండ నగర అధ్యక్షులు నామ రాంప్రసాద్ మేరు, ఉపాధ్యక్షులు పానుగంటి కిరణ్ కుమార్ మేరు, టంగుటూరి సుధాకర్ మేరు, పానుగంటి యాదగిరి మేరు, కార్యదర్శులు అడప నరసింహ మేరు, వాడపల్లి రామ్ కుమార్ మేరు, కార్యవర్గ సభ్యులు వెంపటి జగన్, కొక్కు ఆంజనేయులు, బొడ్డు వేణుగోపాల్, రేణిగుంట్ల సుధీర్, సిద్ధనూరు విక్రం, బంధువులు, ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలోని అక్రమ పశువధ, అనుమతులు లేని కళ్యాణి బిర్యానీ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి

(త్రినేత్ర ట్రూత్‌లైన్)వేములవాడ:



పట్టణంలోని గోవధశాలలు, అక్రమ పశువధ, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంపీడీఓ , వేములవాడ అర్బన్ మండల అధికారులకు విశ్వ హిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి గడప కిషోర్ రావు వినతిపత్రం సమర్పించారు. వేములవాడ రాజన్న దేవస్థానానికి కోడె మొక్కులు చెల్లించే ప్రత్యేక సంప్రదాయం ఉన్నందున గోవులు, కోడెలను భక్తులు పవిత్రంగా భావిస్తారని తెలిపారు. పశు వైద్యాధికారి ధృవపత్రాలు, సంబంధిత అనుమతులు లేకుండా పశువధ జరుగుతున్నట్లయితే వెంటనే తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. అనుమతులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న కళ్యాణి బిర్యానీ సెంటర్లు, ఇతర మాంస విక్రయ కేంద్రాలపై కూడా అధికారులు తనిఖీలునిర్వహించి, ఉల్లంఘనలు ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పట్టణ ప్రజలు, భక్తుల మనోభావాలను గౌరవిస్తూ ఈ అంశంపై అధికారులు తక్షణమే స్పందించాలని గడప కిషోర్ రావు విజ్ఞప్తి చేశారు.

# ఎస్ఆర్ఎస్‌పీ కాలువ నీటి కోసం రైతుల ఎదురుచూపులు

### సాగునీరు లేక ఎండిపోయిన పంటలు
### రైతుల కష్టాలను తెలుసుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు
### సిత్య తండాలో ఎండిపోయిన పంటలపై మాజీ మంత్రి ఆవేదన
### సాగునీరు లేక నష్టపోతున్న రైతులు
### సాగునీటిని విడుదల చేయాలని ఎర్రబెల్లి డిమాండ్



(త్రినేత్ర ట్రూత్‌లైన్) వరంగల్:

సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న పరిస్థితిని చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. పాలకుర్తి నియోజకవర్గ పర్యటనకు వెళ్తున్న క్రమంలో సోమవారం వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం సిత్య తండాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఎస్‌పీ కాలువ నుంచి సాగునీరు విడుదల కాక నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతుల పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, సాగునీరు అందక పంటలు ఎండిపోవడంతో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతు రమావత్ భిక్ష పొలంలోని బోరుతో పాటు సమీపంలోని చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన ఎర్రబెల్లి దయాకర్ రావు.. నీరు అందక ఎండిపోయిన నారు మడిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు రమావత్ భిక్ష, కిషన్ తమ సమస్యలను ఎర్రబెల్లి దయాకర్ రావు దృష్టికి తీసుకువచ్చారు. గత పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సాగునీరు సకాలంలో అందడంతో సంవత్సరానికి 3 పంటలు పండించామని పేర్కొన్నారు. ప్రస్తుతం సాగునీరు అందక పంటలు ఎండిపోతుండటంతో తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సాగునీటి కోసం ఎదురుచూస్తున్న రైతులకు ప్రభుత్వం తక్షణమే అండగా నిలవాలని వారు కోరారు. అనంతరం ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రైతులకు రైతుబంధు, ఎరువులు, విద్యుత్, సాగునీరు సకాలంలో అందించి అండగా నిలిచామని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ



## ఎండిపోయిన కాలువల్లో ఎర్రబెల్లి దయాకర్ రావు పాదయాత్ర

హయాంలో రైతులకు కన్నీళ్లే మిగిలాయని విమర్శించారు. సాగునీరు అందక పంటలు ఎండిపోతున్న పరిస్థితిపై ప్రభుత్వం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా రైతుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి, నష్టపోతున్న రైతులకు అండగా నిలవాలని కోరారు. ఎస్ఆర్ఎస్‌పీ కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి పంటలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జితేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు రంగు కుమార్ గౌడ్, మాజీ మండల రైతుబంధు అధ్యక్షుడు చిన్నపాక శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, మాజీ కో-ఆప్షన్ ఎంపీటీసీ ఎండీ షాబీర్ పాషా, సర్పంచులు గుగులోతు భద్రమ్మ వీరన్న, నరేష్, ఎలికట్టే వేణు, మండల సీనియర్ నాయకులు చీమల బిక్షపతి, బొట్ల మధు, మధుకర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ దొమ్మటి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ బండి సంతోష్, గడ్డి యాకయ్య, నాయకులు దొమ్మటి రాజు, యూత్, సోషల్ మీడియా నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మన్సూరాబాద్‌లో ‘శ్రీ రేణుక ఎల్లమ్మ పూజ స్టోర్’ ఘనంగా ప్రారంభం

(త్రినేత్ర ట్రూత్‌లైన్) మన్సూరాబాద్:



మన్సూరాబాద్ లోని కేబీఆర్ కన్వెన్షన్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన ‘శ్రీ రేణుక ఎల్లమ్మ పూజ స్టోర్’ సోమవారం ఘనంగా ప్రారంభమైంది. నిర్వాహకులు జొన్నలగడ్డ రామాంజనేయులు తన కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేసి, రిబ్బన్ కట్ చేసి ఈ షాపును ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యజమాని జొన్నలగడ్డ రామాంజనేయులు మాట్లాడుతూ.. భక్తులకు కావాల్సిన అన్ని రకాల పూజా సామాగ్రి స్టోర్ లో అందుబాటులో ఉందని తెలిపారు. స్టోర్‌లో రోజూ చేసుకునే పూజలతో పాటు వ్రతాలు, నోములు, హోమాలు, పెళ్లిళ్లు, గృహప్రవేశాలు వంటి శుభకార్యాలకు అవసరమైన పూజా సామాగ్రి అంతా దొరుకుతుంది. ముఖ్యంగా రకరకాల సైజుల్లో అమ్మవారి విగ్రహాలు, కొత్త డిజైన్లలో ఉండే దేవుళ్ల విగ్రహాలు ప్రత్యేకంగా తెప్పించాం. ఇత్తడి, రాగి పూజా సామాన్లు, దీపాలు, పంచపాత్రలు, పసుపు, కుంకుమ, గంధం, కర్పూరం, అగర్‌బత్తులు, సాంబ్రాణి, పూజలకు వాడే పట్టు వస్త్రాలు, పీటలు, రుద్రాక్ష మాలలు, ఫోటోలు అన్నీ మంచి క్వాలిటీతో, రీజనబుల్ రేట్లకే ఇస్తున్నాం. ఏదైనా పూజ ఉంటే దానికి కావాల్సిన లిస్ట్ మొత్తం కిట్ లాగా కూడా ప్యాక్ చేసి ఇస్తాం”లి అని ఆయన తెలిపారు. ఇప్పటికే తమకు బోడుప్పల్, నాగోల్, కుంట్లూరు, హయత్‌నగర్‌లలో బ్రాంచీలు ఉన్నాయని, అక్కడ కస్టమర్ల నుంచి మంచి సపోర్ట్, నమ్మకం లభించడంతోనే ఇప్పుడు మన్సూరాబాద్‌లో కొత్త బ్రాంచ్ ఓపెన్ చేశామని రామాంజనేయులు చెప్పారు. స్థానిక ప్రజలు తమ షాపుకు వచ్చి సేవలని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ఓపెనింగ్ ప్రోగ్రామ్‌కు గణేశుల సుబ్బారావు, గణేశుల శివ ముఖ్య అతిథులుగా వచ్చి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. వీరితో పాటు కుటుంబ సభ్యులు, బంధువులు, ఫ్రెండ్స్, చుట్టుపక్కల కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వేదాంతు లెర్నింగ్ సెంటర్ కొత్తపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ఘనంగా ‘ఫ్రెషర్స్ డే’ వేడుకలు

(త్రినేత్ర ట్రూత్‌లైన్) కొత్తపేట:

మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ఎం.ఈ.రెడ్డి గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం వేదాంతు లెర్నింగ్ సెంటర్ కొత్తపేట బ్రాంచ్ ఆధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. 2026–27 విద్యా సంవత్సరంలో కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులను ఈ వేదికగా సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వేదాంతు తెలంగాణ స్టేట్ హెడ్ రవి కిరణ్, అకాడమిక్ హెడ్ భాను ప్రతాప్, బిజినెస్ హెడ్ విజయ్ సాగర్, మరియు కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న మేకల గురుప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల విడుదలైన జేఈఈ ఫలితాలలో దిల్?సుఖ్‌నగర్ బ్రాంచ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని నిర్వాహకులు తెలిపారు. కేవలం ఒకే ఒక బ్యాచ్ నుంచి 40 మంది విద్యార్థులు పరీక్ష రాయగా, అందులో 15 మందికి ఐఐటీ సీట్లు సాధించి అఖిల భారత స్థాయిలో బ్రాంచ్ కీర్తిని ఇనుమడింపజేశారని వెల్లడించారు. విద్యార్థులకు ఐఐటీ, నీట్ కోచింగ్‌లో అత్యంత ప్రతిభావంతులైన ఉపాధ్యాయుల చేత బోధన అందిస్తున్నామని, ఇక్కడ క్లాసులు ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఉంటాయని తెలిపారు. విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రెండు కెమెరాల అడ్వాన్స్‌డ్ మానిటరింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఒక కెమెరా ద్వారా పిల్లలను, వారి అటెండెన్స్ పేరెంట్స్‌కు వెళ్లేలా చూస్తుండగా, రెండోది ఫ్యాకల్టీ మానిటరింగ్ కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. తరగతి గదిలో బోధన పూర్తయిన వెంటనే విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడానికి ప్రత్యేక ‘క్లిక్కర్’ విధానాన్ని అమలు చేస్తున్నామని, దీనివల్ల విద్యార్థులు ఆ రోజు పాఠాన్ని ఎంతవరకు అర్థం చేసుకున్నారో అప్పటికప్పుడే అంచనా వేసి తక్షణ పరిష్కారాలు అందిస్తున్నామని చెప్పారు. అలాగే విద్యార్థుల పురోగతిపై ప్రతి రెండు వారాలకోసారి పేరెంట్స్–టీచర్స్ మీటింగ్ నిర్వహించి, పిల్లల సందేహాలు మరియు సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు వెల్లడించారు. దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్, అబ్దుల్లాపూర్‌మెట్, ఎల్బీనగర్, వనస్థలిపురం, నాగోల్, రామంతాపూర్, ఉప్పల్, హయత్ నగర్, సరూర్ నగర్, చైతన్యపురి తదితర ప్రాంతాల నుండి టెన్త్ క్లాస్ పూర్తి చేసుకుని ఇంటర్మీడియట్ మరియు లాంగ్ టర్మ్ కోర్సులలో (ఐఐటీ–జేఈఈ, నీట్) చేరాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు నేరుగా దిల్?సుఖ్‌నగర్ బ్రాంచ్‌ను సంప్రదించి అడ్మిషన్లు పొందవచ్చునని నిర్వాహకులు తెలిపారు.




# పట్టణ బిఆర్ఎస్ పార్టీ, మహిళా విభాగం ఆధ్వర్యంలో ర్యాలీ

**–ధర్నా, తాహశిల్దార్ కు వినతి పత్రం అందజేత**
**–పేద కుటుంబాలకు ఆసరాగా నిలిచే కళ్యాణలక్ష్మిని రద్దు చేసే కుట్రనువిరమించుకోవాలి**
**–బీఆర్ఎస్ పార్టీ డిమాండ్**

(త్రినేత్ర ట్రూత్‌లైన్) **వేములవాడ :**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిలుపు మేరకు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మినరసింహారావు ఆదేశాలతో పట్టణ బిఆర్ఎస్ శ్రేణులు తెలంగాణ ప్రభుత్వం హైకోర్ట్ లో ప్రైవేటు వ్యక్తి ఉచితాలు రద్దు చేయాలని ప్రజా ప్రయోజనాల వాజ్యం దాఖలు చేస్తే ఉచిత పథకాలుఏందుకుకొనసాగాలంటూ ప్రభుత్వానికి కౌంటర్ దాఖలు చేయమానీ నోటిన్ లు ఇస్తే నెలదాటిన ప్రభుత్వ న్యాయవాదులు ఇంతవరకు స్పందించకుండా పేదింటి ఆడబిడ్డల ప్రయోజనాలకు సంబంధించిన కీలకమైన అంశంలో ప్రభుత్వం సరైన వాదనలుఎందుకువినిపించలేకపోయిందో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను పూర్తిగా రద్దు చేయాలనే కుట్ర జరుగుతుందని మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి–రాజు,సినియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్ ఆరోపించారు.కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ పథకాన్ని 2014లో అక్టోబర్ 2న మేనిఫెస్టోలో పెట్టకు న్నా ఎస్సి,ఎస్టీ లకు,మైనారిటీ మొదటగా 51,000లు క్రమక్రమంగా 75,000లు ఆందరికి 1,00,116లు గత ప్రభుత్వంపేదలకుఅందించిందని ఈ పథకాన్నీ యథావిధిగా కొనసాగిస్తూ మెనిఫెస్టోలో పెట్టిన ప్రకారం లక్షతో పాటు తులం బంగారం అమలు చేయాలని డిమాండ్ చేశారు.వేములవాడ పట్టణంలో పార్టీ శ్రేణులు పట్టణంలోని తెలంగాణ చౌక్ నుంచి తహసీల్దార్ కార్యాలయం



వరకు భారీ ర్యాలీగా వెళ్లారు. 2023 లో నాడు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఈ సంవత్సరం డిసెంబర్ 9 తారిఖూ లక్షతో పాటు తులం బంగారం ఇస్తా అనీ మహిళల ఓట్లు దండుకోనీ ప్రభుత్వంవచ్చాకవ మహిళలందరి నిమో సంచేశాం నఅన్నారు.నాడు కెసిఆర్ ప్రభుత్వం తల్లి,బిడ్డల సంక్షేమం కోరకు గర్భిణిలకు అంగన్వాడీ సెంటర్లో న్యూట్రిషన్ కీట్,కెసిఆర్ కిట్ పథకం రద్దు చేశారనీ పేదలకు అర్దిక భారం కాకుండా ఆండగా ఉండే ఈ సంక్షేమ పథకాన్నీ కూడా తొలగించేందుకు రేవంత్ సర్కార్ కుట్ర చేస్తోందని ఆరోపిస్తూ, ప్రభుత్వం తమ వైఖరిని మార్చుకోవాలని నాయకులు ధర్నా చేస్తూ నినాదాలు చేశారు. ర్యాలీ అనంతరం తహసీల్దార్‌ను కలిసి ప్రభుత్వానికి కళ్యాణ లక్ష్మి,షాదిముబారక్ కోనసాగేలా నివేదిక పంపాలని తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాల ఆడపిల్లల పెళ్లిళ్లకు ఈ పథకాలు ఎంతో ఆసరాగా నిలిచాయని బీఆర్ఎస్ మహిళ కౌన్సిలర్లు ఏనుగు జ్యోతి,వెంగళ ఆనితలు పేర్కొన్నారు.కెసిఆర్ ఇచ్చిన కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ఎలాంటి కుట్రలు చేయకుండా లబ్ధిదారులందరికీ లక్షతో పాటు తులం బంగారం సహాయం అందేలా పథకాలను కొనసాగించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ప్రజా పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు నిరసన కార్యక్రమంలో కౌన్సిలర్లు వాసాల లావణ్య–శ్రీనివాస్, ఏనుగు తిరుపతిరెడ్డి,వెంగళ శ్రీకాంత్ గౌడ్,మాజీ కౌన్సిలర్లు గూడూరి మధు, సిరిగిరిరాంచందర్,మారం కుమార్,కోండ నర్సయ్య,రేగుల రాజేశం,పెద్ది రాజు,గోస్కుల నర్సయ్య,ఉల్లెందు లహ న్మంత్,మహిళ నాయకురాళ్లు వెుట్టల ఆనూష,జంగిటి శ్రీనిధి,పెద్ది లలిత,మంతె సందిప్,సుంకపాక రాజు,వెంకట్ రెడ్డి,నత్తిరెడ్డి,నిమ్మశెట్టి రాజు,కనకయ్య,రాధ కిషన్ రావు,జంగిటి సంజీవ్,బోల్లం దేవరాజు,జడల చిన్న శ్రీనివాస్,బోజ్జ శ్రీనివాస్,పబ్బ మహేశ్,నీరటి మల్లేశం,ఆంజత్ పా షా,రఫీక్,నాగుల రాము,ఆసద్,హరిష్,ఆరుణ్,కిరణ్,ప్రవిణ్,చంద్రమోహన్,తదితరులు మహిళలు

## నలుగురు చిన్నారులకు కొత్త జీవితాలు

**కేరళ, కర్ణాటక, తెలంగాణకు చెందిన దంపతులకు అధికారికంగా దత్తత**

(త్రినేత్ర ట్రూత్‌లైన్) సిద్దిపేట:



జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సిద్దిపేట శిశు గృహంలో ఉన్న నలుగురు చిన్నారులను సోమవారం అధికారికంగా దత్తతకు అందజేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కే. హైమావతి చేతుల మీదుగా కేరళ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన దంపతులకు చిన్నారులను దత్తతగా అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కే. హైమావతి దత్తత తీసుకున్న తల్లిదండ్రులతో మాట్లాడుతూ చిన్నారులను బాగా చదివించి, వారు ఆసక్తి చూపే రంగంలో ప్రోత్సహించాలని సూచించారు. పిల్లలకు మంచి భవిష్యత్‌ను అందించే బాధ్యతను తల్లిదండ్రులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు. పిల్లలకు ప్రేమ, ఆప్యాయతతో కూడిన కుటుంబ వాతావరణాన్ని కల్పించి వారి భవిష్యత్‌కు బంగారు బాటలు వేయాలని సూచించారు. జిల్లాలో పిల్లలు లేని దంపతులు చిన్నారులను దత్తత తీసుకోవాలనుకుంటే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం సిద్దిపేటలోని శిశు గృహం లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం ద్వారా అధికారికంగా దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. చట్టబద్ధమైన విధానంలో దత్తత తీసుకోవడం ద్వారా భవిష్యత్‌లో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు. చిన్నారుల సంరక్షణ, భద్రత, భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్దేశించిన దత్తత విధానాలను ప్రతి ఒక్కరూ పాటించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సీహెచ్ శారద, జిల్లా బాలల పరిరక్షణ అధికారి కె. రాము, శిశు గృహ మేనేజర్ రాజు, సామాజిక కార్యకర్త రాజారాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ‘ట్రయంఫ్ వనస్థలిపురం’ నూతన షోరూం ఘనంగా ప్రారంభం

(త్రినేత్ర ట్రూత్‌లైన్) వనస్థలిపురం:



ప్రముఖ ద్విచక్ర వాహన బ్రాండ్ ‘ట్రయంఫ్ రెట్రో మోటార్ సైకిల్స్’ కు చెందిన నూతన షోరూమ్ ‘ట్రయంఫ్ వనస్థలిపురం’ అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఈ వేడుకలో వాహనదారులను ఎంతగానో ఆకర్షించే సరికొత్త ‘స్పీడ్ ట్విన్ 1200 కేఫ్ రేసర్’ మోడల్ బైక్‌ను తిరుమల గ్రూప్ ఎండీ కె.గౌతమ్ ఆవిష్కరించారు.ఈ సరికొత్త వాహనం ఫీచర్లను చూసి ఆటోమొబైల్ వర్గాలు, బైక్ రైడర్లు ఆకర్షితులయ్యారు.నగరంలోని బైక్ ప్రియులను విశేషంగా ఆకర్షించిన ఈ కార్యక్రమానికి ‘మ్యాడ్ మ్యాక్స్ రైడింగ్ క్లబ్’ సభ్యులు హాజరై సందడి చేశారు.కేవలం వాహనాల ప్రదర్శనకే పరిమితం కాకుండా, రైడర్లు తమ అద్భుతమైన ప్రయాణ అనుభవాలను తోటి వారితో పంచుకునేందుకు వీలుగా ‘స్టోరీస్ ఫ్రమ్ ది శాడిల్’ అనే ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బైకర్లు తమ సాహస యాత్రల గురించి వివరించారు. అలాగే ఈ వేడుకకు విచ్చేసిన అతిథులు, బైక్ ప్రియులను అలరించేందుకు ఏర్పాటు చేసిన లైవ్ మ్యూజిక్, రుచికరమైన విందు భోజనం ఎంతగానో ఆకట్టుకున్నాయి. నగరంలోని ద్విచక్ర వాహన ప్రియులు భారీగా తరలిరావడంతో ట్రయంఫ్ షోరూమ్ ప్రారంభోత్సవ వేడుక అత్యంత కోలాహలంగా సాగింది.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**ఈపీఎస్ కనీస పెన్షన్ రూ.7,500కు పెంచాలి..**
**బీడీ కార్మికులకు రూ.4,016 జీవన భృతి ఇవ్వాలి:**
**బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్.**

(త్రినేత్ర ట్రూత్‌లైన్)సిద్దిపేట:

కార్మికుల సమస్యలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు కలాల్ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. కార్మిక సమస్యల పరిష్కారం కోసం బీఎంఎస్ కేంద్ర కార్యవర్గం ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట బీఎంఎస్ ఆధ్వర్యంలో భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం బీఎంఎస్ నిరంతరం పోరాటం చేస్తోందన్నారు. ప్రజాప్రతినిధుల జీతాలు, ఇతర ప్రయోజనాలు ఎప్పటికప్పుడు పెరుగుతున్నప్పటికీ కార్మికుల వేతనాలు, పెన్షన్ల విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. రాజకీయ ప్రయోజనాల కోసం హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని కోరారు. ఈపీఎస్ కనీస పెన్షన్‌ను ప్రస్తుత రూ.1,000 నుంచి రూ.7,500కు పెంచాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం కార్మికుల కనీస వేతనాలకు సంబంధించిన జీవోలను వెంటనే



సవరించి కనీస వేతనాన్ని రూ.30 వేలకు పెంచాలని కోరారు. బీడీ కార్మికులకు నెలకు రూ.4,016 జీవన భృతిని ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన అందరికీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవన భృతి కోసం బీడీ కార్మికుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వెంటనే అమలు చేయాలని కోరారు. అసంఘటిత కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ వంటి సామాజిక భద్రతా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా, అంగన్‌వాడీ, మధ్యాహ్న భోజన కార్మికులు తదితర స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సామాజిక భద్రతతో పాటు పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. ఈఎస్ఐ, పీఎఫ్ సీలింగ్‌ను రెండింతలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సంబంధించిన లేబర్ కోడ్‌లలో, ఓఎస్‌హెచ్ అండ్ డబ్ల్యూసీ (రూల్స్ అండ్ బైలాస్), పారిశ్రామిక చట్టాల్లో అవసరమైన మార్పులు చేయాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాబోయే రోజుల్లో దేశవ్యాప్తంగా మరిన్ని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని బీఎంఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బోలెక్కేశ్వరి, జిల్లా అధ్యక్షుడు చామకూరి రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ముద్దం రాజిరెడ్డి, బీడీ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కందికొండల్ రెడ్డి, నాయకులు దొంతుల మల్లేశం, వసంత, లక్ష్మి, బుచ్చిలింగం, విష్ణు, రాజు, చల్ల శీను, కృష్ణమూర్తి, శీను తదితరులతో పాటు బీడీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Publiser & Owned by PERIKA ABHILASH, Address: 2-1-243/25/A, AMBEDKAR NAGAR, NALGONDA, TELANGANA-508001.
Printing: KOLANU PRINTERS H. NO: 6-2-1058, PLOT NO. 10, OLD VT COLONY, HYD ROAD, NALGONDA, TELANGANA-508001.